మెహిదీపట్నంలో ఇఫ్తార్

నాంపల్లి నియోజకవర్గం మెహిదీపట్నం హుమాయూన్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో విజయ్‌నగర్ కాలనీ డివిజన్ ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి డాక్టర్ షేక్ ఖాసీం, ఎంఐఎం నాయకులు జలాల్‌తో కలిసి పాల్గొన్నారు.

- మెహిదీపట్నం

సెహరి విందు

విజయ్‌నగర్ కాలనీ అల్‌సబా చౌరస్తాలో ఎంఐఎం నాయకుడు ముక్రం అలీ సిద్ధిఖీ ఆధ్వర్యంలో సెహరి ఏర్పాటు చేశారు. రంజాన్ మాసంలో సాయంత్రం ఇఫ్తార్ ఏర్పాటు చేసినట్లుగానే తెల్లవారుజామున సెహరి ఏర్పాటు చేస్తారు. ముక్రం అలీ సిద్ధిఖీ సెహరి విందును బుధవారం తెల్లవారుజామున నిర్వహించారు. నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ విందులో పాల్గొని అందరికీ భోజనాలను వడ్డించారు.

- మెహిదీపట్నం

ముగిసిన ఉపవాసం.. నేడు ఈద్ ఉల్ ఫితర్

ముస్తాబైన అంబర్‌పేట మున్సిపల్ మైదానం ఈద్గా

గోల్నాక, ఏప్రిల్ 10 : కఠోర ఉపవాస దీక్షలతో ముస్లింలంతా నెల పాటు నిత్య దైవ నామస్మరణతో గడిపారు. ఖురాన్ పఠనంతో సేద తీరారు. నమాజుతో మోక్షాన్ని అనుసరించారు. గురువారం పండుగ జరుపుకోవాలని మతపెద్దల ప్రకటన వెలువడింది. దీంతో రంజాన్ సందడి మొదలైంది.. నేడు ఈద్గాలలో జరుగనున్న ప్రార్థనల కోసం అంబర్‌పేటలోని ముస్లిం సోదరులు సిద్ధమయ్యారు. రంజాన్ ఉపవాస దీక్షలు పూర్తి చేసిన ముస్లిం సోదరులు గురువారం జరిగే ప్రార్థనల కోసం అంబర్‌పేట మున్సిపల్ మైదానం ఈద్గాలో అన్నిఏర్పాట్లు పూర్తి చేశారు. కాళ్లు కడుక్కునేందుకు నీటి వసతితో పాటు అన్నివసతులతో మైదాన ప్రాంతాన్ని శుభ్రంగా తీర్చిదిద్దారు. నియోజకవర్గంలోనే అతిపెద్దదైన అంబర్‌పేట ఈద్గా మైదానంలో ఒక్కసారి వేలాది మంది ప్రార్థనలు చేసుకునే వీలుండంతో దాదాపుగా పరిసర ప్రాంతాల్లోని ముస్లిం సోదరులు ఇక్కడే ప్రార్థనలు నిర్వహిస్తారు.

రంజాన్ ప్రత్యేక ప్రార్థనలకు ముస్తాబవుతున్న అంబర్‌పేట ఈద్గా మైదానం

శుభాకాంక్షలు

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 10 : తెలంగాణ రాష్ట్ర ప్రజలు, ఉద్యోగులకు టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) శుభాకాంక్షలు తెలిపారు. కుల,మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలు, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని పవిత్ర మాసంగా భావించి నెలరోజుల పాటు ఉపవాస దీక్ష చేసి ఆ అల్లాను ప్రార్థించడం జరి గిందన్నారు. దేశం అన్నిరంగాల్లో ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా భగవంతుడిని వేడుకోవడం జరుగుతుందని తెలిపారు.

రేషన్ కిట్ల పంపిణీ

కార్వాన్ నియోజకవర్గం గోల్కొండలో రంజాన్ సందర్భంగా గోల్కొండ బోనాల కులవృత్తుల సంఘం అధ్యక్షుడు బి.సాయిబాబాచారి, మహంకాళి ఆలయ పూజారి సురేశ్ చారితో కలిసి నిరుపేద ముస్లిం కుటుంబాలకు రేషన్ కిట్లను పంపిణీ చేశారు.

- మెహిదీపట్నం

బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గెలుపే లక్ష్యం

ఎమ్మెల్యే ముఠాగోపాల్‌కు బొకే అందజేస్తున్న పాశం రవి

చిక్కడపల్లి, ఏప్రిల్ 10 : సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ భారీమెజార్టీతో విజయం సాధించే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రతి నాయకుడు కృషి చేయాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాశం రవి బుధవారం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు జరిగిందన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశామని తెలిపారు. అపుడు అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిదారులు అనేక మంది ఉన్నారని వివరించారు. ఈ విషయాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

'రాజ్యాంగ విలువలను ధ్వంసం చేస్తున్నది'

వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ సుధాకర్

కవాడిగూడ, ఏప్రిల్ 10 : బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ విలువలను ధ్వంసం చేస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. బుధవారం దోమలగూడలోని లిబర్టీలోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా 'భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకిక వాదాన్ని రక్షించాలి' అంశంపై హైదరాబాద్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్వహిస్తున్న సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆప్ నాయకులతో కలిసి విడుదల చేశారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోడీ తన నియంతృత్వ ధోరణితో ప్రజాస్వామ్యం, లౌకికవాదాన్ని ఖూనీ చేస్తున్నారని వాపోయారు. మోడీ ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు ఏజెన్సీలను ఉపయోగించుకుంటుందని తెలిపారు. మనుస్మృతి ప్రవేశపెట్టడం ఆలోచన అత్యంత ప్రమాదకరమైనదన్నారు. కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్రా రాముగౌడ్, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి నర్సింగ్ యమున గౌడ్, అధికార ప్రతినిధి జావేద్ షరీఫ్, సోషల్ మీడియా ఇన్‌చార్జి సోహెల్, నాయకులు టి. రాకేశ్ సింగ్, శివాజీ, మౌనిక పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

అబిడ్స్, ఏప్రిల్ 10 : వేసవిలో తాగునీటి సమస్య లేకుండా అధికారులు చూడాలని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్ అన్నారు. జాంబాగ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆయన బుధవారం పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆనంద్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. బోర్‌వెల్ సమస్యలుంటే వాటర్ వర్క్స్ జీఎం జాన్ షరీఫ్‌కు ఫిర్యాదు చేసి మరమ్మతులు జరిగేలా చూసినట్లు తెలిపారు. ప్రజలకు ఏ విధమైన సమస్యలున్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు పాటు పడ్తానన్నారు. బీఆర్ఎస్ హయాంలో నీటి సమస్యలు ఉండేవి కావని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కార్యక్రమంలో మనోహర్ పటాక్, డి.సురేశ్, సతీశ్, విజయ్ జోషి, సురేశ్, నగేశ్, మహేశ్, బంటి, కిశోర్ మహరాజ్, ఉష జోషి, అర్చన, సుమిత, స్వాతి, అశోక్, లక్కీ, కొంకర్‌దేవి, లక్ష్మి, నరసింహ పాల్గొన్నారు.

సమస్యలను పరిశీలిస్తున్న గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్

కాంగ్రెస్ గౌడ సామాజిక వర్గాన్ని విస్మరించింది

చిక్కడపల్లి, ఏప్రిల్10 : కాంగ్రెస్ గౌడ సామాజిక వర్గాన్ని విస్మరించిందని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలోని సాధన సమితి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. గత పార్లమెంట్ ఎన్నికల్లో రెండు పార్లమెంట్ టిక్కెట్లు ఇచ్చిన కాంగ్రెస్ ఈసారి గౌడలకు మొండిచేయి చూపించిందని మండిపడ్డారు. ఒక వైపు రాహుల్‌గాంధీ కులగణన, సామాజికన్యాయంపై మాట్లాడుతుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ సామాజిక న్యాయానికి తూట్లు పోడుస్తున్నారని ధ్వజమెత్తారు. బీజేపీ, బీఆర్ఎస్ ఇచ్చిన గౌరవం కాంగ్రెస్ పాటించాలన్నారు.

ఉగాది వేడుకలను బుధవారం రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుపుకున్నట్లు తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. పచ్చడిని న్యాయవాదులకు పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై. కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. కృష్ణ, సెక్రెటరీ ఎ. అనంతసేనా రెడ్డి, సభ్యులు మీనాక్షి, లీడీ రిప్రజెంటేటీవ్ కీత్‌కుమార్ పాల్గొన్నారు.

- కవాడిగూడ

పాతనగర మున్నూరుకాపు అధ్యక్షుడు, గౌలిపుర డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు తిరుపతి శివకుమార్ ఆధ్వర్యంలో ఉగాది సందర్భంగా పలువురు సంఘ సేవకులకు సన్మానించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు పుస్తే శ్రీకాంత్, దత్తు, రమేశ్, బాల్‌రాజ్, పంచజన్య, అశోక్ కుమార్, వినోద్, తోట అశోక్ పాల్గొన్నారు.

- చాంద్రాయణగుట్ట

సాహితీ సంస్థల సేవలు అపూర్వం

పారిజాతం పత్రికను ఆవిష్కరిస్తున్న కొలకలూరి ఇనాక్

చిక్కడపల్లి, ఏప్రిల్ 10 : వాల్మీకి సాంస్కృతిక సంస్థ, భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్ చేస్తున్న సేవలు అపూర్వమైనవని పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ అన్నారు. ఉగాదిని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని చిక్కడపల్లి కల్చరల్ సీటీలో కవి సమ్మేళనం, ౬ ఉగాది పురస్కారాలను ప్రదానోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఇనాక్ హాజరై పారిజాతం పత్రికను ఆవిష్కరించారు. ప్రముఖ కవి వి.డి. రాజగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో భారతీయ ఫౌండేషన్ అధ్యక్షుడు కళారత్న డాక్టర్ బిక్కి కృష్ణ, తెలుగు వన్ ఎండీ కంఠంనేని రవి శంకర్, నాళేశ్వరం శంకరం, డాక్టర్ జెల్లి విద్యాసాగర్, రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి, సాహితీ పోషకులు కృష్ణారెడ్డి మాట్లాడారు. ప్రముఖ సంఘ సేవకులు బి.వి.రెడ్డి, హెచ్ మారెప్ప, మహాబోధి కృష్ణ మూర్తి, కళా గోపాల్, పొలయ్యలను ఉగాది జాతీయ పురస్కారాలనుతో సన్మానించారు.

కులగణనపై ఒత్తిడి తేవాలి

కులగణన చేపట్టే విధంగా బీజేపీ సీనియర్ బీసీ నాయకులు ప్రధానిపై ఒత్తిడి తీసుకురావాలని జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి డిమాండ్ చేశారు. బుధవారం కాచిగూడలో విలేకరులతో మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి, చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

- కాచిగూడ

ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

గుడిమల్కాపూర్ డివిజన్‌లో కాంగ్రెస్ నాయకులు తూముకుంట అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పతాకావిష్కరణ, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి, కార్వాన్ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఉస్మాన్ బిన్ హమ్మద్ అల్ హాజరితో కలిసి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కార్వాన్ ఏ – బ్లాక్ అధ్యక్షుడు వేణుగౌడ్, బొట్టు రామ్, బొమ్మ రాజు కృష్ణమూర్తి, దుర్గా ప్రసాద్, జగన్ గౌడ్, దర్శన్, వినోద్ చోగ్లే, శోభాపాండే, టి. శ్రీనివాస్, ఆదర్శ్, నవీన్ ముదిరాజ్, మధు, సత్యనారాయణ యాదవ్ పాల్గొన్నారు.

- కార్వాన్

పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలి



ముషీరాబాద్, ఏప్రిల్ 10 : జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలని ధరణి వ్యవహారాల కమిటీ చైర్మన్ ఎం.కోదండరెడ్డి అన్నారు. పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రాంనగర్‌గుండు వద్ద జరుగుతున్న జాతీయ పతాక ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. పింగళి వెంకయ్య చిత్ర పటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షురాలు కె.హెచ్.ఎస్. జగదాంబ, చైర్మన్ కె.శ్యామలరావు, కాంగ్రెస్ నాయకులు నిరంజన్, కుమార్‌రావు, భాస్కర్, నాగేశ్వరరావు, జిఎన్ కేశవ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఇంటిపై కప్పు కూలి.. పలువురికి గాయాలు

కార్వాన్, ఏప్రిల్ 10 : కార్వాన్ డివిజన్ అల్లూరి సీతారామరాజు నగర్ బస్తీలో ఓ ఇంటి పై కప్పు కూలి ఇంట్లో నివసిస్తున్న ఆరుగురు గాయాల పాలయ్యారు. ప్రాంతంలోని నివాసాలు శిథిలావస్థకు చేరుకోవడంతో గతంలో కొన్ని ఇండ్లు కూలగా ప్రజలు గాయాల పాలయ్యారు. బుధవారం సాయంత్రం ఓ నివాసం పై కప్పు కూలి పడడంతో మహిళ, నలుగురు చిన్నారులకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న సీపీఎం కార్వాన్ డివిజన్ కార్యదర్శి కల్యాణ్ ఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. ఇండ్లు కూలిపోయిన బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

లైంగికదాడి.. వ్యక్తి అరెస్టు

కాచిగూడ, ఏప్రిల్ 10 : యువతిపై లైంగికదాడికి పాల్పడిన వ్యక్తిని కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎస్సై సుభాష్ కథనం ప్రకారం.. సత్యానగర్‌కు చెందిన అశోక్‌కుమార్ కుమారుడు అఖిల్ ప్రైవేటు ఉద్యోగి. గోల్నాకకు చెందిన 29 ఏండ్ల యువతిని మభ్యపెట్టి పలుమార్లు లైంగికదాడికి పాల్పడ్డాడు. అయితే.. సదరు యువతి పెండ్లి చేసుకోవాలని కోరగా.. ఇదిగో.. అదిగో ఉంటూ తప్పించుకుతిరుగుతున్నాడు. దీంతో యువతి తనను మోసం చేశాడని పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకుని.. బుధవారం అఖిల్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మెహిదీపట్నం ఏప్రిల్ 10 : గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన హబీబ్ నగర్ పీఎస్ పరిధిలో బుధవారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బడీమసీద్ సమీపంలోని ఫుట్‌పాత్‌పై మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది పడి ఉం డగా స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఫొటోలో వ్యక్తిని గుర్తు పట్టేవారు 8712660480ను సంప్రదించాలని ఇన్‌స్పెక్టర్ రాంబాబు తెలిపారు.

ప్లాట్‌ఫారంపై వృద్ధుడు మృతి

కాచిగూడ, ఏప్రిల్ 10 : ప్లాట్‌ఫారంపై వృద్ధుడు మృతి చెందాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధుడు(45) శివరాంపల్లి రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం – 2 చివర్లో మంగళవారం రాత్రి మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడి ఒంటిపై ఆకుపచ్చ రంగు పుల్ చొక్క, గోధుమ రంగు ప్యాంట్ ఉన్నది. ఎత్తు 5.3 ఉన్నట్లు పేర్కొన్నారు. కేసును కాచిగూడ రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సెల్‌ఫోన్ మాయం

కాచిగూడ, ఏప్రిల్ 10 : చార్జింగ్ పెట్టిన ఖరీదైన సెల్‌ఫోన్‌ను గుర్తుతెలియని వ్యక్తి దొంగిలించారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఇబ్రహీంపట్నం, మంచాల, ఆరుట్ల ప్రాంతానికి చెందిన వెంకట నర్సింహారెడ్డి కుమారుడు చాడ కృష్ణమోహన్‌రెడ్డి ప్రైవేటు ఉద్యోగి. బెంగళూరుకు వెళ్లడానికి బుధవారం కాచిగూడ రైల్వేస్టేషన్‌కు వచ్చాడు. ప్లాట్‌ఫారం–3లో సెల్‌ఫోన్‌ను చార్జింగ్ పెట్టాడు. ఇదే అదునుగా దొంగలు సెల్‌ఫోన్‌ను దొంగిలించారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దాంతో కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో శోభాయాత్ర నిర్వహించాలి

- రెండు వేల పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు
- అధికారులు, శ్రీరామ, హనుమాన్ ర్యాలీ నిర్వాహకులతో సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఈస్ట్‌జోన్ డీసీపీ రావుల గిరిధర్

సుల్తాన్‌బజార్, ఏప్రిల్ 10 : శ్రీరామ నవమి శోభాయాత్ర, హనుమాన్ వీర విజయ యాత్రను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఈస్ట్‌జోన్ డీసీపీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. బుధవారం సిద్దంబజార్‌లోని తారా ఇంటర్నేషనల్ హోటల్‌లో 9 ప్రభుత్వ శాఖలు, శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి యాత్రల నిర్వాహకులతో కలిసి కో – ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఏసీపీలు శంకర్, రఘు, జయపాల్‌రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ సంపత్ కుమార్, జీహెచ్ ఎంసీ సర్కిల్ –14 అధికారులు, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖ, హార్టికల్చర్, ఆర్ అండ్ బీ, ఎక్సైజ్, టీఎస్ఆర్టీసీ అధికారులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. ఉత్సవ నిర్వాహకులు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా యాత్రను నిర్వహించాలని సూచించారు. అ యాత్ర సజావుగా సాగేందుకు రెండు వేల మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తును నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.

నిర్వాహకులు సహకరించాలి

17న శ్రీరామ నవమి శోభాయాత్ర, 23న హనుమాన్ వీర విజయయాత్ర సజావుగా సాగేందుకు నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు . దారి పొడవునా జీహెచ్ఎంసీ అధికారులు గుంతలు లేకుండా చూడాలన్నారు. చెట్ల కొమ్మలు, విద్యుత్ తీగలు, కేబుల్ వైర్లు అడ్డుగాలేకుండా.. ఊరేగించే విగ్రహాలకు ఆటంకం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అన్నారు. యాత్ర కొనసాగించే మార్గంలో జలమండలి అధికారులు తాగునీటిని సమకూర్చాలని అన్నారు. కార్పొరేటర్లు శంకర్‌యాదవ్, రాఖేశ్ జైస్వాల్, శ్రీరామ ఉత్సవ సమితి ప్రతినిధులు గోవిందర్‌రాఠి, డాక్టర్ భగవంత్‌రావు, కరోడిమల్, మహేందర్‌వ్యాస్ మాట్లాడుతూ.. దారి పొడవునా చెట్ల కొమ్మలు లేకుండా చూడాలని అన్నారు. పోలీసులు భక్తులను తోసి వేస్తున్నారని ఇలాంటివి జరుగకుండా పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ శాఖ అధికారులు పర్యవేక్షిస్తూ యాత్ర పూర్తయిన అనంతరం విద్యుత్ వ్యవస్థను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

కార్యక్రమంలో అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ లింగే శ్వర్‌రావు, సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి, నారాయణగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, డీఐలు మధుకుమార్, నాగార్జున, ఎస్సైలు కిరణ్‌కుమార్‌రెడ్డి, మధుసూదన్, నరేశ్, శ్వేత, ప్రతిభ, జగదీశ్, రామ్‌కిషన్, అబ్దుల్ రషీద్, నిర్వాహకులు వైకుంఠం, బాబు గురు, కృష్ణ, ఎన్.ఆర్. లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

40 ఏండ్ల చరిత్ర తిరుగ రాస్తాం

బీజేపీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత, గోల్కొండ బీజేపీ అధ్యక్షుడు పాండు యాదవ్

అబిడ్స్, ఏప్రిల్ 10 : హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రజల సహకారంతో బీజేపీ విజయం సాధించి పాతనగరాన్ని బంజారాహిల్స్, జూబ్లిహిల్స్ తరహాలో అభివృద్ధి చేస్తామని మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్‌రావు, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి మాధవీలత పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి బీజేపీ విజయం సాధించి 40 ఏండ్ల చరిత్రను తిరుగ రాస్తామని ధీమా వ్యక్తం చేశారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించిన హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ నాయకులు, కార్యకర్తల సమ్మేళనంలో వారు పాల్గొని మాట్లాడారు. మజ్లిస్ అక్రమాలు చేస్తోందని కేంద్ర ఎన్నికల కమిషన్ ధర్మంగా ఎన్నికలు నిర్వహించేందుకు గాను అధికారులను కోరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్లమెంట్ ఇన్‌చార్జి అట్లూరి రామకృష్ణ, గోల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు విపాండు యాదవ్, భాగ్యనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ కన్వీనర్ అల్వాల ఇంద్రసేనా రెడ్డి, గోషామహల్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ ఎం.కృష్ణ, కార్పొరేటర్లు జి.శంకర్ యాదవ్, రాకేశ్ జైస్వాల్, ఎం.శశికళ కృష్ణ, లాల్‌సింగ్, డాక్టర్ సురేఖ ఓం ప్రకాశ్ భీష్వ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థల ఆక్రమణను అడ్డుకున్న అధికారులు

బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు

ముషీరాబాద్, ఏప్రిల్ 10 : అడిక్‌మెట్ రైల్వే ట్రాక్ సమీపంలో ప్రభుత్వ స్థలాన్ని కొందరు ఆక్రమించుకోవడానికి చేసిన ప్రయత్నాలను రెవెన్యూ అధికారులు బుధవారం అడ్డుకున్నారు. స్థలానికి సంబంధించి కోర్టులో వివాదం కొనసాగుతుండగా ఓ వర్గం వారు కొంత తమదంటూ రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డును తొలగించే ప్రయత్నం చేశారు. ఈ విషయమై స్థానికులు ముషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా డిప్యూటీ తహసిల్దార్ హేమంత్ సిబ్బంది, పోలీసులతో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. తొలగించిన బోర్డును తిరిగి ఏర్పాటు చేసే ప్రయత్నం చేయగా ఓ వర్గం వారు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, అధికారులు, స్థానికుల మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నది. స్థలం వివాదం కోర్టులో ఉందని సర్దిచెప్పిన అధికారులు ఎట్టకేలకు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. తాము ఏర్పాటు చేసిన బోర్డులను తొలగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని డిప్యూటీ తహసీల్దార్ తెలిపారు.

కేసీఆర్ వెంటే.. ముఠా గోపాల్

చిక్కడపల్లి, ఏప్రిల్ 10 : కాంగ్రెస్ అసత్య ప్రచారాలను నమ్మవద్దని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెంటనే ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఉంటారని ఆయన తనయుడు, పార్టీ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ అన్నారు. ఎమ్మెల్యే పార్టీ మారుతున్నట్లు కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. అందులో నిజం లేదని స్పష్టం చేశారు. బుధవారం గాంధీనగర్‌లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కొన్ని యూట్యూబ్ చానల్‌ల్లో అసత్య ప్రచారం చేస్తూ ఎమ్మెల్యేలు, క్యాడర్‌లో గందరగోళం సృష్టించాలని ప్రయత్నాలుచేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే విలువలు, ప్రజల కోసం రాజకీయాలు చేసే వ్యక్తి అని, కేసీఆర్ వెంటనే ఉంటారని పార్టీ నాయకులు, కార్యకర్తలు అయోమయానికి గురి కావద్దని సూచించారు. తాము కేసీఆర్ యొక్క సైనికులమని ఆయన వెంటే మేము ముందుకు నడుస్తామని స్పష్టం చేశారు.

బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సుధీర్‌కుమార్

అబిడ్స్, ఏప్రిల్ 10 : రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బంగారు సుధీర్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్ గౌడ్ బంగారు సుధీర్ కుమార్